క్లుప్తంగా

శేఖర్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న ఉపేందర్

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన శేఖర్ తల్లి అరుణకు నేరేడుచర్ల మెకానికల్ అధ్వర్యంలో రూ.52 వేల 500ల ఆర్థికసాయాన్ని బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో నేరేడుచర్ల ట్రాక్టర్ మెకానికల్ యూనియన్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆటోనగర్ అధ్యక్షుడు గోపి, మాజీ ఉపసర్పంచ్ కొంకు శ్రీనివాస్, కాశీం, మీరా, నాజర్, శ్రీనివాస్‌చారి, భాస్కర్‌రావు, సోమాచారి, వెంకటయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

18వ వార్డులో డ్రెయినేజీ అస్తవ్యస్తం


మురుగు కాలువను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని 18వ వార్డులో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆ వార్డులో మురుగు కాలువలను పరిశీలించి మాట్లాడారు. డ్రెయినేజీలో పూడిక తీయకపోవడంతో దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పూడిక తీయించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బి.వెంకటనారాయణ, కె.మట్టయ్య, ఎ.సుదర్శన్, పి.జానయ్య, ఎం.సత్యనారాయణ, జి.రామయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ కృష్ణమూర్తి

మునగాల : విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మునగాల పోలీస్‌స్టేషన్ ఏఎస్‌ఐ కృష్ణమూర్తి కోరారు. శనివారం మండలంలోని నర్సింహులగూడెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్‌లలో సైబర్ నేరగాళ్లు చేసే మెసేజీలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. ఈ విషయంపై విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఆగస్టు నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని నడిగూడెం అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ మైనం శోభన్ బాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పూర్తి వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

నేరేడుచర్ల : ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్, జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య అన్నారు. శనివారం మండలంలోని దాసారంలో నిర్వహించిన మత్స్య సహకార సంఘం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ మత్స్య సహకార సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మెరుగు రామయ్య, ఉపాధ్యక్షుడిగా మెరుగు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మెరుగు సతీష్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి రవి, నాయకులు పంగ శ్రీను, అంబేద్కర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

చెట్లతో పర్యావరణానికి మేలు

కోదాడఅర్బన్ : భారతీయ జీవిత బీమా సంస్థ వారి ఆధ్వర్యంలో జరగుతున్న ప్లాంట్ ఏ లైఫ్(పీఏఎల్) కార్యక్రమంలో భాగంగా ఎల్ఐసీ కోదాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బ్రాంచ్ సీనియర్ మేనేజర్ జి.భానుకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వందల మొక్కలకు పైగా నాటారు. ఈ సందర్భంగా భానుకుమార్ మాట్లాడుతూ చెట్లు పర్యావరణానికి మేలు చేస్తాయని, ప్రజలు స్వచ్ఛమైన ప్రాణవాయువును తీసుకుని ఆహ్లాదంగా జీవించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు విజయ శంకర్, సువర్ణ రాణి, సంస్థ ఉద్యోగులు, ఏజెంట్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు


కోదాడరూరల్ : గ్రామంలో సమస్యలను వివరిస్తున్న కూచిపూడి ఎంపీటీసీ కోటేశ్వరరావు


గరిడేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెండెం సుజాత


మునగాల : సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బిందు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఎంపీపీ స్పందిస్తూ అధికారులకు అనేకసార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని, తక్షణమే గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాని ఆదేశించారు. గానుగుబండకు వెళ్లేదారిలో గారకుంటతండా వద్ద కల్వర్టు కూలిపోయే ప్రమాదం ఉందని, అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆ గ్రామ సర్పంచ్ గుగులోతు బాబునాయక్ సభ దృష్టికి తీసుకురాగా.. ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ జవాబిచ్చారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వృద్ధులకు వేలిముద్రలు పడకపోవడంతో కూలీ డబ్బులు రావడం లేదని గానుగుబండ ఎంపీటీసీ పరమేష్ తెలుపగా సమస్య రాష్ట్రమంతా ఉందని త్వరలో పరిష్కారం అవుతుందని ఎంపీడీఓ వనజ తెలిపారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని రాయినిగూడెం ఎంపీటీసీ సందీప్ కోరారు. రైతులు రైతు బీమాకు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రియతమ్‌కుమార్ తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై ప్రత్యేక చొరవ చూపి గ్రామాలకు నీటిని అందించాలని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ కన్మంతరెడ్డి వనజ, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, తహసీల్దార్ కార్తీక్, ఏపీఓ సురేష్, ఎంఈఓ చత్రునాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు ఉన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీత

కోదాడరూరల్ : గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ఎజెండాల చదివి వినిపించారు. అనంతరం కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులను నిలదీశారు. కూచిపూడిలో వ్యవసాయ మోటార్ల కోసం ఏడాది కిందట డీడీలు తీస్తే అధికారుల తప్పుడు అంచనాతో నేటివరకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కాలేదని తెలిపారు. భూ పంచాయతీలు ఉన్న చోట టీఫెన్ కట్టినప్పటికీ సర్వేయర్ కొలతలకు రాకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటర్ ట్యాంక్ ఓ పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారిందని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గత యాసంగి సీజన్‌లో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎందుకు బీమా, నష్టపరిహారం అందలేదని ఏఈఓను ప్రశ్నించారు. ఈ సమస్యలపై ఆయా శాఖల అధికారులు సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీవిజయ, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, పశువైద్యాధికారి నాగేంద్రబాబు, పీఆర్ ఏఈ రాము, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఓ రవి, ఎంఈఓ సలీం షరీఫ్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు ఉన్నారు.

గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం

మునగాల : అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితో మండలంలో సమస్యలు పరిష్కరించవచ్చని ఎంపీపీ ఎలక బిందు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఆమె మండిపడ్డారు. అనంతరం నారాయణగూడెం సర్పంచ్ గోపిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు చేయడం లేదని, తమ గ్రామంపై వివక్ష చూపుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశంలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అనంతరం ఎంపీపీ ప్రగతి నివేదికను చదివి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శరవేగంగా జీపీ భవన నిర్మాణాలు


కొత్తతండాలో జీపీ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జానకిరాములు

మఠంపల్లి : మండలంలో నూతనంగా ఏర్పడిన గిరిజన తండాల గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పంచాయతీ భవనాల నిర్మాణాల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎంపీడీఓ మామిడి జానకిరాములు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని కొత్తతండా, కాల్వపల్లితండా, లాలితండాలలో పంచాయతీ భవనాల నిర్మాణాలను పరిశీలించి మాట్లాడారు. మండలంలో నూతనంగా 13 గిరిజన తండాలు కొత్తగా పంచాయతీలుగా ఏర్పడినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ ఆంజనేయులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా 'డబుల్' లబ్ధిదారుల ఎంపిక


మాట్లాడుతున్న జెడ్పీటీసీ జగన్‌నాయక్

మఠంపల్లి : డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలకు లబ్ధిదారుల ఎంపికను డ్రా ద్వారా పారదర్శకంగా చేసినట్లు జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని యాతవాకిళ్లలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో జరిగిన గ్రామ సభలో లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ ఇళ్లకు మొత్తం 231 మంది దరఖాస్తు చేసుకోగా థర్డ్ పార్టీ పరిశీలన అనంతరం 29 మందిని అర్హులుగా గుర్తించి వారిలో 20 మందిని డ్రా ద్వారా ఎంపిక చేశామన్నారు. అదే విధం 72 ఇళ్ల స్థలాలకు గాను 184 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వారిలో విచారణ ద్వారా 63 మందిని, డబుల్ బెడ్ రూం ఇళ్లు రాని 9 మందిని మొత్తం కలిపి 72 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుజిత్, ఉపసర్పంచ్ శాంతినరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు, వార్డుసభ్యులు శ్రీదేవినాగయ్య, జ్యోతిలింగయ్య, నాగులు, నాగయ్య, వెంకన్న, రమణసైదులు, సైదాహుస్సేన్, నాగుల్‌మీరా, నాగరాజు, కాశయ్య, ప్రకాష్, బాలనాగయ్య గ్రామస్తులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు చేయూత

మోతె : మండల పరిధిలోని రాంపురంతండాలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఓర్సు రాయుడు -దేవి దంపతుల ముగ్గురు పిల్లలకు శనివారం హైదరాబాద్ మావేరిక్స్ రోటరీ క్లబ్ అండ్ రోజ్ చారిటబుల్ సంస్థ (ఆలంబన) వ్యవస్థాపక అధ్యక్షుడు దేవ్ అమర్ రూ.3 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలంబన సంస్థ నుంచి ముగ్గురు పిల్లలకు ప్రతినెల వెయ్యి రూపాయలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర విద్యా సంస్థ కన్వీనర్ జానిమియా, ఆలంబన ప్రాజెక్టు సమన్వయ కర్తలు సూర్యనారాయణ, మల్లెల ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వెల్‌కమ్ పార్టీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన విద్యార్థులకు వెల్‌కమ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు. అలాగే పట్టణంలోని పెర్ల్ ఇన్‌ఫినిటీ స్కూల్‌లో శనివారం బోనాల పండుగ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, ఎస్‌ఎంసీ చైర్ పర్సన్ భూక్యా స్వప్న, వైస్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మసీదు దుకాణాన్ని స్వాధీనం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఉస్మానియా మసీద్ కాంప్లెక్స్‌లోని 5వ నంబర్ దుకాణాన్ని వక్ఫ్‌బోర్డ్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ముస్లిమ్స్ జేఏసీ నాయకులు శనివారం కోరారు. తప్పుడు ధ్రువ పత్రాలతో అధికారులను తప్పుదారి పట్టిస్తున్న భూలక్ష్మిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సుశీలకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ముస్లిమ్స్ జేఏసీ నాయకులు, ముస్లిం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి మెకానిక్‌లకు ఆటోనగర్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని నేరవేర్చారని బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన ఆటోనగర్‌ను ఆయన పరిశీలించిన మాట్లాడారు. 11 ఎకరాల్లో మెకానిక్‌ల కోసం ఆటోనగర్ ఏర్పాటు పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నేరేడుచర్ల ట్రాక్టర్ మెకానికల్ యూనియన్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆటోనగర్ అధ్యక్షుడు గోపి, మాజీ ఉపసర్పంచ్ కొంకు శ్రీనివాస్, కాశీం, మీరా, నాజర్, శ్రీనివాస్‌చారి, భాస్కర్‌రావు, సోమాచారి, వెంకటయ్య, నాగరాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

నడిగూడెం : పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి కోరారు. శనివారం ఆ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మల్లెబోయిన మల్లేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

నడిగూడెం : బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల కోఆర్డినేటర్ పాలడుగు ప్రసాద్ కోరారు. శనివారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని పుల్లయ్య, బోనగిరి ఉపేందర్, మాజీ సర్పంచ్‌లు చిల్లంచర్ల సత్యనారాయణ, దున్నా సుధాకర్, గడ్డం మల్లేష్, దాసరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

గరిడేపల్లి : కేజీబీవీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు కోరారు. శనివారం గరిడేపల్లిలోని కేజీబీవీ పాఠశాలను వారు సందర్శించి ఈనెల 20వ తేదీన జరిగే చలో ఎస్‌పీడీ ఆఫీస్ కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎలక సైదిరెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంబాబు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శైలజ, ఉపాధ్యాయులు రేణుక, రమ, కల్పన, సుహాసిని, సైదమ్మ, కవిత, సుశీల తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

మేళ్లచెరువు : మండలంలోని హేమ్లాతండాలో ఇళ్ల స్థలాలకు అనర్హులను ఎంపిక చేశారని, పేదరికంలో తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శనివారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మహిళలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి స్థలం ఎంపికలో దళారులు చేతివాటం ప్రదర్శించి తమ వారికి స్థలం వచ్చేలా ఎంపిక జరిపినట్లు పేర్కొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు, బోయి, సైదమ్మ, సుక్కి, రాములమ్మ,ర మేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యపై రాద్ధాంతం చేస్తున్న ప్రభుత్వం

కోదాడఅర్బన్ : రాష్ట్రంలో విద్యుత్ సమస్యపై అధికార పార్టీ రాద్ధాంతం చేస్తోందని, గ్రామాల్లోకి వెళ్లి రైతులను అడిగితే వ్యవసాయానికి ఎంత మెరుగైన వి ద్యుత్ అందుతుందో తెలుస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శనివారం కోదాడలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సరఫరాకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంత అప్పుచేసింది, అందులో ఎంత అవినీతి జరిగిందనేది పక్కన పెడితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటే విద్యుత్ సరఫరా మెరుగుపడిన మాట వాస్తవమేన న్నారు. కానీ నగరాల్లో ఉండే బీఆర్‌ఎస్ నాయకుల ఇళ్లకు మాత్రమే 24 గంటల విద్యుతసరఫరా అవుతుందని, వారు క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులతో మాట్లాడితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ప్రభుత్వం ఏదో జరిగిపోతుందని బెదిరిపోయి దిష్టిబొమ్మలు తగులపెట్టి ధర్నాలు చేయవలసిన పరిస్థితి కాదని, కేసీఆర్, కేటీఆర్‌ల మెప్పు పొందడానికి, భవిష్యత్‌లో టికెట్ వస్తుందో, రాదోనని కొందలు నాయకులు విచక్షణ కోల్పోయి ఆందోళనలు చేయడం సమంజసం కాదని అన్నారు.

గ్రంథాలయం అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యం

నేరేడుచర్ల : నేరేడుచర్ల గ్రంథాలయం అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శనివారం శాఖా గ్రంథాలయంలో తాగి పడేసిన మద్యం సీసాలను పరిశీలించి మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో గ్రంథాలయాలు మద్యం ప్రియులకు అడ్డాగా మారడం బాధకరమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్షుడు కర్రి సతీష్‌రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మెండం రమణ, మండల అధ్యక్షుడు తక్కెళ్ల నాగార్జున, నాయకులు వెంకటేశ్వర్లు, సురేష్‌బాబు, గోవర్ధన్, నవీన్, తదితరులు ఉన్నారు.

టీడీపీ మండల కమిటీ ఎన్నిక


గురువయ్యను సన్మానిస్తున్న టీడీపీ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి

చిలుకూరు : గ్రామాల్లో టీడీపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి కోరారు. శనివారం చిలుకూరులో జరిగిన టీడీపీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. పదవికి పలువురు పోటీ పడడంతో ఓటింగ్ పద్ధతిలో అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. అత్యధికంగా సాతులూరి గురవయ్యకు ఓట్లు రావడంతో అధ్యక్షుడిగా నియమించారు. ఉపాధ్యక్షులుగా గంగిరెడ్డి సైదిరెడ్డి, రామినేని లవయ్య, ప్రధాన కార్యదర్శిగా భాస్కర సైదులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మోదుగు వెంకట్‌రెడ్డి, వేముల పుల్లారావు, ప్రచార కార్యదర్శులుగా మరీదు నాగరాజు, ఆలేటి నాగరాజు, కోశాధికారిగా దొంగరి లక్ష్మయ్య, కార్యదర్శులుగా బూర మల్లయ్య, మామిడి వీరబాబు, గుండు సురేష్, షేక్ ఖాజాలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొల్లు నర్సయ్య, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఓరుగంటి ప్రభాకర్, మండవ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కృష్ణారావు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్‌లో యువకుల చేరిక

నేరేడుచర్ల : భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. శనివారం నేరేడుచర్లలో పలువురు యువకులు ఏఐవైఎఫ్‌లో చేరగా వారికి కండువాలు కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శివ, సంతోష్ తదితరులు ఉన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


ఆధునీకరించిన పీర్లసావిడిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ : ముస్లింల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని 33వ వార్డులో మున్సిపల్ నిధులు రూ.5 లక్షలతో ఆధునీకరించిన పీర్లసావిడిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకొని వారి సంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ పి.సత్యబాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ ఖదీర్‌పాషా, ముస్లిం నాయకులు నయీం, షఫీ, రహీం, ఉద్దండు, ఫయాజ్, ముస్తఫా, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


గరిడేపల్లిలో సీసీ డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

గరిడేపల్లి : నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం గరిడేపల్లిలోని 12వ వార్డులో ఎంపీపీ సుజాతశ్రీనివాస్‌గౌడ్ మండల పరిషత్ నిధులు రూ.3 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులు, తుమ్మయిగడ్డలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ స్వప్న వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడే కృష్ణనాయక్, ఉప సర్పంచ్ సైదాబిరాజ్ మహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరయ్య, పాఠశాల చైర్‌పర్సన్ స్వాతి, ఎంఈఓ చత్రునాయక్, ఏఈ ప్రదీప్, నారాయణ, నర్సయ్య, మట్టయ్య, హుస్సేన్, నాగేశ్వర్‌రావు, ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

పీర్ల పండగ కరపత్రం ఆవిష్కరణ

హుజూర్‌నగర్ : హిందూ ముస్లింల ఐక్యతను చాటే పీర్లపండగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో ఈనెల 19 నుంచి 29 వరకు నిర్వహించనున్న పీర్లపండగ కరపత్రాన్ని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముజావర్లు ఎమ్మెల్యేకు పండుగ ఆహ్వానాన్ని అందజేశారు. పట్టణంలోని పలువురు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పుర ప్రముఖులకు పండుగ ఆహ్వానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్లు షేక్ సైదా, మోయిన్, నాగులు, మీరాపాషా, చాంద్ పాషా, అన్వర్, బాబా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

చిలుకూరు : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం చిలుకూరు సీపీఐ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. దీంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుంతోందని అన్నారు. ప్రజా సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో త్వరలో ప్రత్యక్ష ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, జిల్లా, మండల నాయకులు రెమిడాల రాజు, కొండలు, దొడ్డా వెంకటయ్య, ఆంజనేయులు, మట్టయ్య, రామారావు, సత్యం, పెద మల్లయ్య, జయసుధ, అలివేలు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి


పాలకవీడు : ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ సభ్యులు

పాలకవీడు : ఉద్యోగులకు భద్రత, భరోసా లేని సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ సంఘం మండల అధ్యక్షుడు కొణతం వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 16న జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ఓపీఎస్ సంకల్ప రథయాత్ర ప్రారంభమవుతుందని, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా, మండల నాయకులు యూసుఫ్, బాలు, ధర్మరాజు, బాలకృష్ణ, నాగరాజు, అనంతరెడ్డి, అంజయ్య, సంధ్య, తార, కవిత, స్వప్న, సైదమ్మ, విజయ, రమాదేవి, రేణుక, జానీ, కిరణ్, హరికృష్ణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

కోదాడఅర్బన్ : ఈనెల 18న కోదాడకు వస్తున్న ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి సీరంగి ఏడుకొండలు కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు తిరుగుతూ సంకల్ప రథయాత్ర పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఏపీఓ ఎండీ షరీఫ్‌బాబా, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, సూపరింటెండెంట్ వి.వెంకన్న, టీఎస్‌సీపీఎస్‌ఐఈయూ డివిజన్ బాధ్యులు జయంత్, ముక్తార్ సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నడిగూడెం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే నినాదంతో ఈ నెల 16 నుంచి నిర్వహించతలపెట్టిన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు రామినేని సతీష్ పిలుపునిచ్చారు. శనివారం కాగితరామచంద్రాపురంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రథయాత్ర వాల్ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు ఇమామ్, నాయకులు సైదానాయక్, తొడేటి బాబు, సత్యనారాయణరెడ్డి, అజ్మతుల్లా, వెంకట్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె


కోదాడరూరల్ : పంచాయతీ కార్మికులకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు

గరిడేపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు యాకుబ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో కార్యదర్శుల సమ్మెను మద్దతు తెలిపి అనంతరం ఎంపీపీ సుజాతశ్రీనివాస్‌కు కార్మికుల సమస్యలు వివరించారు. సత్యం, సైదులు, రమేష్, గోపి, మహేష్, లింగమ్మ, ఇషాక్, రాజు ఉన్నారు.

చిలుకూరు : తమను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ర్యాలీ నిర్వహించారు. జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టికోల శ్రీనివాస్‌రావు, కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, జాకీర్‌హుస్సేన్, తిరపయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు

మునగాల : ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాక కూడా సమస్యలు పరిష్కరించాలని కార్మికవర్గం సమ్మెకు దిగాల్సి రావడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని సీపీఐ జిల్లా నాయకుడు సీహెచ్ .సీతారామ్ విమర్శించారు. మండల కేంద్రంలో కార్మికులకు శనివారం ఆయన సంఘీభావం ప్రకటించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాసర్ల రాజేష్, కాసర్ల అఖిల్, త్రినాథ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్మికుల నిరవధిక సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, హుస్సేన్, వెంకటేశ్వర్లు, షేక్ హుసన్‌మియా పాల్గొన్నారు.

నడిగూడెం : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఉద్యమం చేస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం వంటావార్పు నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు నాగరాజు, సుభాని పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 10వ రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసూల్‌మియా, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రవి, మైసయ్య ఉన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 10వ రోజు కొనసాగింది. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, వెంకటేశ్వర్లు, భగవాన్, మరియమ్మ, శ్రీనివాసరావు జ్యోతిరాణి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పంచాయతీ కార్మికులకు శనివారం బీజేపీ నాయకులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెలో ఉన్న కార్మికులకు బీజేపీ నాయకులు భోజన వసతి ఏర్పాటు చేశారు. బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, నూనె సులోచన, రాధాకృష్ణ, సత్యనారాయణ, పుల్లారావు, వెంకటకృష్ణ, వెంకటనారాయణ, ముత్యాలు, రాజశేఖర్ ఉన్నారు.

జెడ్పీ చైర్ పర్సన్‌కు వినతి

మోతె : తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికకు మండల పారిశుద్ధ్య కార్మికులు వినతిపత్రం అందజేశారు.